# ఉద్యోగాలు

## ఫ్యాక్ట్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్) మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**ఖాళీలు:** కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, సివిల్, కంప్యూటర్ సైన్స్, అడ్మినిస్ట్రేషన్, మార్కెటింగ్ విభాగాల్లో మేనేజ్‌మెంట్ ట్రెయినీలు - 44, లీగల్ ఆఫీసర్ -1, అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) - 5.

**అర్హతలు:** సంబంధిత విభాగంలో బీఈ / బీటెక్ / ఎంబీఏ / ఎంఎస్‌డబ్ల్యూ / పీజీ / అగ్రికల్చరల్ బీఎస్సీతో పాటు మేనేజ్‌మెంట్‌లో రెండేళ్ల డిప్లొమా / ఎల్‌ఎల్‌బీ / సీఏ / ఐసీడబ్ల్యూఏ ఉండాలి. అనుభవం అవసరం.

**వయసు:** మార్కెటింగ్, లా అభ్యర్థులకు 28 ఏళ్లు, మిగిలిన వారికి 26 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక:** రాతపరీక్ష, గ్రూప్‌డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో. **చివరి తేదీ: ఆగస్టు 10**

**వెబ్‌సైట్: www.fact.co.in**

## ఏయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు

ఆంధ్రా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ / టీచింగ్ అసోసియేట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**ఖాళీలు:** మొత్తం 137

**అర్హతలు:** సంబంధిత విభాగంలో పీజీ ఉండాలి. యూజీసీ నెట్ / స్లెట్ / సెట్ / గేట్‌లో అర్హత సాధించాలి.

**వయసు:** 45ఏళ్లకు మించకూడదు.

**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో సూచించిన విధంగా

**చివరి తేదీ: జులై 15**

**వెబ్‌సైట్: www.andhrauniversity.edu.in**

## ఇండియన్ ఆర్మీలో ఆఫీసర్లు

ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ద్వారా వెటర్నరీ కార్ప్స్‌లో ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**ఖాళీలు:** ఎస్ఎస్‌సీ ఆఫీసర్ ఇన్ రీమౌంట్ వెటర్నరీ కార్ప్స్

**అర్హతలు:** వెటర్నరీ సైన్స్ / అలైడ్ సైన్స్‌లో డిగ్రీ ఉండాలి.

**వయసు:** 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక:** రెండు దశల్లో నిర్వహించే ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ ద్వారా

**దరఖాస్తు:** పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును పోస్టు ద్వారా పంపాలి.

**చివరి తేదీ: ఆగస్టు 30**

**వెబ్‌సైట్: www.indianarmy.in**

## ఇస్రోలో అకౌంట్స్ ఆఫీసర్లు

ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అకౌంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ఖాళీలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు-2, అకౌంట్ ఆఫీసర్లు - 5.

**అర్హతలు:** ఎంబీఏ / పీజీ / ఏసీఏ / ఎఫ్‌సీఏ / ఏఐసీడబ్ల్యూఏ/ ఎఫ్ఐసీడబ్ల్యూఏ ఉండాలి. అనుభవం అవసరం.

**వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.

**ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో **చివరి తేదీ: ఆగస్టు 1**

**వెబ్‌సైట్: www.isro.gov.in**

## హెచ్‌ఏఎస్‌లో సీనియర్ రెసిడెంట్లు

న్యూఢిల్లీలోని డాక్టర్ హెగ్డేవర్ ఆరోగ్య సంస్థాన్ (హెచ్‌ఏఎస్) సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**ఖాళీలు:** సీనియర్ రెసిడెంట్లు - 30, జూనియర్ రెసిడెంట్లు - 29.

**అర్హతలు:** ఎంబీబీఎస్‌తో పాటు సంబంధిత విభాగంలో ఎండీ లేదా డీఎన్‌బీ డిగ్రీ / బీఎడ్. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఉండాలి.

**వయసు:** సీనియర్ రెసిడెంట్ పోస్టులకు కనీసం 33 ఏళ్లు, జూనియర్ రెసిడెంట్ పోస్టులకు కనీసం 30 ఏళ్లుండాలి.

**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ: జులై 26**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో సూచించిన విధంగా

**వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in**

---

# ప్రతిభ

**ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో 30 మార్కులు 'చైల్డ్ డెవలప్‌మెంట్, పెడగాజీ' (సైకాలజీ) విభాగానికి కేటాయించారు. మిగిలిన వాటితో పోలిస్తే ఇది కొంచెం క్లిష్టమైన విభాగమే. ఇతర సబ్జెక్టుల మాదిరిగా దీన్ని దిగువ తరగతుల్లో నేర్చుకోకపోవడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా మనోవిజ్ఞాన శాస్త్రాన్ని డీఎడ్ / బీఎడ్ కోర్సుల్లో భాగంగా మాత్రమే అభ్యసిస్తారు. మారుతోన్న విద్యా విధానంలో దీని ప్రాముఖ్యం పెరుగుతోంది. అందుకే టెట్‌లో ఈ ప్రశ్నలు కీలకంగా మారాయి.**

### కారు బొమ్మను పగలగొట్టి...

## లోపల ఏముందోనని అన్వేషిస్తుంటే..?

**ఏపీ టెట్**

**శిశు వికాసం - పెడగాజి**



కోటపాటి హరిబాబు

చైల్డ్ డెవలప్‌మెంట్, పెడగాజీ విభాగానికి సంబంధించిన ప్రశ్నలు గతంలో నేరుగా జ్ఞానాత్మక రంగాన్ని పరీక్షించే విధంగా ఉండేవి. ఇప్పుడు ఎక్కువ శాతం ప్రశ్నలు అవగాహన, వినియోగ రంగానికి సంబంధించినవిగా ఉంటున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు పరీక్షకు సిద్ధం కావాల్సి ఉంటుంది.

### అభ్యాసకుడి వికాసం



తల్లి గర్భంలో ఫలదీకరణం చెందిన రోజు నుంచి పూర్తిస్థాయి వయోజనులుగా ఎదిగే ప్రక్రియను మనం 'పెరుగుదల - వికాసం' అంటాం. ఈ పెరుగుదల - వికాసం ప్రక్రియలో మరో ముఖ్య అంశం 'పరిపక్వత' (Maturity).

**పెరుగుదల:** శిశువులో జరిగే పరిమాణాత్మక మార్పులను పెరుగుదల అంటారు. ఈ మార్పు కొంత వయసు వచ్చేటప్పటికి ఆగిపోతుంది. అందుకే ఇది పరిమితమైన భావన. భౌతికంగా కనిపించే ఈ మార్పులను కొలవవచ్చు. ఉదా: ఎత్తు, బరువులో కనిపించే మార్పు.

**వికాసం:** ఇది విస్తృతమైన భావన. శారీరక, మానసిక, సాంఘిక, నైతిక మార్పులను కలిగిన గుణాత్మక ప్రక్రియ.

**పరిపక్వత / పరిణతి:** జన్మతహా వ్యక్తిలో ఉండే సహజ సామర్థ్యాలు వయసుతోపాటు క్రమంగా అభివృద్ధి చెందే ప్రక్రియనే పరిపక్వత లేదా పరిణతి అంటారు. జీవి పెరుగుదల - వికాసాలకు ఇది ముఖ్యమైన కారణం. ఈ పరిపక్వత లేదా పరిణతి పరిమాణాత్మక, గుణాత్మక మార్పులను సూచిస్తుంది. ఉదా:

1. పుట్టిన శిశువుకు దంతాలు ఉండవు. 6 నెలల వయసు నుంచి దంతాలు రావడం మొదలవుతాయి.
2. పుట్టినపుడు తలను నిలబెట్టలేని శిశువు 4 నెలల వయసు రాగానే నిలబెడతాడు.

వికాసం = పరిపక్వత × అభ్యసనం

### వికాస నియమాలు లేదా సూత్రాలు

జీవుల శారీరక పెరుగుదల, మానసిక పరిపక్వత, ఉద్వేగ వికాసాలు కింది నియమాలను అనుసరించి జరుగుతాయి. అవి:

- వికాసం వ్యక్తి జీవితకాలమంతా నిరంతరంగా, అవిచ్ఛిన్నంగా జరుగుతూనే ఉంటుంది.
- ఇది నిర్దిష్ట క్రమానుగత పద్ధతిలో, కచ్చితమైన నమూనాను అవలంబిస్తుంది.
- వ్యక్తిగత భేదాలను అనుసరించి వికాసం అభివృద్ధి చెందుతుంది.
- వికాసం అనేది మానవ వికాస దశలన్నింటిలో ఒకే విధంగా జరగదు.
- వివిధ వికాసాలు ఏకీకృత మొత్తంగా, పరస్పరం సంబంధం ద్వారా జరుగుతాయి.
- వికాసం అనేది సంచిత స్వభావం కలిగిన ప్రక్రియ.
- వికాసం రెండు నిర్దేశిక పోకడలను అనుసరిస్తుంది. దీనిలో
  - ఎ) శిరోపాదాభిముఖ వికాస నియమం.
  - బి) సమీప దూరస్థ వికాస నియమం.
- వ్యక్తిలోని సామర్థ్యాలు, పరిసరాలలోని కారకాల మధ్య జరిగే పరస్పర చర్యే వికాసం.
- వికాసం సాధారణ దశ నుంచి నిర్దిష్ట దిశగా సాగుతుంది.
- వికాసం అనువంశికత - పరిసరాల ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

### మాదిరి ప్రశ్నలు

**1.** పునీత్ అనే 4వ తరగతి విద్యార్థి కూడికలు, తీసివేతలు, గుణకారం నేర్చుకుని, వాటి ద్వారా భాగహార సమస్యలను పూర్తి చేయడంలో ఇమిడి ఉన్న వికాస సూత్రం ఏది?
1) వికాసం క్రమానుగత నియమాన్ని పాటిస్తుంది.
2) వికాసం సాధారణ అంశం నుంచి నిర్దిష్టానికి పాకుతుంది.
3) వికాసం సంచితమైంది. 4) పైవన్నీ

**2.** తల్లిగర్భంలో శిశువు మొదట శిరస్సు ఏర్పడిన తర్వాత శరీర భాగాలన్నీ అభివృద్ధి చెందటంలో ఉన్న వికాస నియమం?
1) వికాసాన్ని ప్రాగూక్తీకరించవచ్చు.
2) శిరోపాదాభిముఖ వికాస నియమం.
3) వికాసం క్రమానుగతమైంది.
4) సమీప దూరస్త వికాస నియమం.

**3.** పరిపక్వతకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యం ఏది?
1) పరిపక్వత జైవిక ప్రక్రియకు సంబంధించింది.
2) పరిపక్వత పరిసర సంబంధంతో అధికంగా ప్రభావితం అవుతుంది.
3) పరిపక్వతకు కొంత వరకు బాహ్య ప్రత్యేక శిక్షణ అవసరం.
4) ఆహార నియమాలను అనుసరించి పరిపక్వత అభివృద్ధి చెందుతుంది.

**4.** నవజాత శిశువులో కనిపించే సాధారణ ఉత్తేజం వయసుతోపాటు క్రమంగా అభివృద్ధి చెంది ఆనందం, ఆహ్లాదం, అసూయగా మార్పు చెందడం ఏ వికాస సూత్రం అవుతుంది?
1) వికాసానికి కచ్చితమైన దిశ ఉంటుంది.
2) వికాసం సాధారణం నుంచి నిర్దిష దిశగా సాగుతుంది.
3) వికాసం సంచితమైంది. 4) పైవన్నీ

**5.** కింద పేర్కొన్న వాటిలో అభివృద్ధి సూత్రం కానిదేది?
1) వికాసం సంచిత ప్రక్రియ
2) వికాసం గతిశీల ప్రక్రియ
3) వికాసం విపర్యయాత్మకమైంది.
4) వికాసం క్రమానుగతమైంది.

**6.** కింద పేర్కొన్న ఏ అభివృద్ధి దశలలో పెరుగుదలతో పాటు వికాసం కూడా వేగంగా ఉంటుంది?
1) తొలి బాల్య దశ 2) శైశవ దశ
3) వయోజన దశ 4) మధ్య వయసు

**7.** 'ఉద్వేగ కేథార్సిస్' అంటే ఏమిటి?
1) ఉద్వేగాలు ఏర్పడే స్థితి.
2) ఉద్వేగ ఒత్తిడిని తగ్గించుకునే తనలోని నియంత్రణమే.
3) ఉద్వేగాలు ధారాపాతంగా ఉండేస్థితి.
4) ఉద్వేగాలు బాగా అభివృద్ధి చెందే స్థితి.

**8.** 'పాఠశాల వాతావరణం విద్యార్థి సమగ్ర మూర్తిమత్వానికి దోహదపడాలి'- ఈ వాక్యంలో వికాస పెరుగుదల సూత్రాలకు సంబంధించిన అంశాన్ని గుర్తించండి?
1) వికాసాన్ని ప్రాగూక్తీకరించవచ్చు.
2) వికాసంలో వైయక్తిక బేధాలుంటాయి.
3) అన్ని దశలలో పెరుగుదల వికాసం ఒకే విధంగా ఉండదు.
4) వికాసం ఏకీకృత మొత్తంగా జరుగుతుంది.

**9.** 'కౌమార దశలోని విద్యార్థులు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోలేరు' - ఇది ఏ రకానికి చెందిన ఆటంకంగా గుర్తించాలి?
1) మానసిక ఆటంకం 2) భౌతిక ఆటంకం
3) శారీరక ఆటంకం 4) సాంఘిక, పరిసర ఆటంకం

**10.** వివిధ వికాస దశలకు సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) పూర్వ బాల్యదశ - ఆత్మభావన ఏర్పాటు
2) శైశవదశ - అన్వేషణా దశ
3) కౌమారదశ - గుర్తింపు దశ
4) వయోజనదశ - Void దశ

**11.** శిశువు 'నార్సిజం' (తనను తాను ప్రేమించుకోవడాన్ని) ప్రదర్శించే దశ ఏది?
1) శైశవదశ 2) ఉత్తర బాల్యం
3) కౌమారం 4) పూర్వ బాల్యం

**12.** పూర్వ బాల్యదశకు సంబంధించి కింది వాక్యాలలో సరికాని దాన్ని గుర్తించండి?
1) సాంఘిక వికాసంలో అతి ముఖ్య దశ
2) జ్ఞానేంద్రియ వికాసం అధికంగా ఉంటుంది.
3) విజ్ఞాన తృష్ణ, అన్వేషణ అనే లక్షణాలు కనబడతాయి.
4) జట్లు కట్టి ఆటలాడడానికి సంసిద్ధంగా ఉంటారు.

**13.** వ్యక్తి వికాస దశలలో ఏది ముఖ్యమైన దశ?
1) యవ్వన దశ 2) బాల్య దశ
3) వయోజన దశ 4) కౌమార దశ

**14.** 'ఒత్తిడి, ప్రయాస, కలత, జగడంలతో కూడుకున్నదే కౌమారం' అని నిర్వచించింది ఎవరు?
1) కోహ్లన్ 2) ఎరిక్ ఫ్రామ్
3) స్టాన్లీ హాల్ 4) ఎరిక్ కింగ్లర్

**15.** రాజు అనే విద్యార్థి సమ వయస్కులతో తిరుగుతూ ముఠాలను ఏర్పాటు చేసుకుంటూ ఆనందం పొందుతుంటే, ఆ విద్యార్థి ఏ దశకు చెందినవాడై ఉంటాడు?
1) యవ్వన దశ 2) ఉత్తర కౌమారం
3) ఉత్తర బాల్యదశ 4) పూర్వ బాల్యదశ

**16.** 'భాషావికాసం' శిశువులో జరిగేటప్పుడు ఏ కాలాన్ని 'ముద్దు పలుకులదశ' అని అంటారు?
1) పుట్టినప్పటి నుంచి 6 నెలల వరకు
2) 6 నెలల నుంచి 18 నెలల వరకు
3) 4 నెలల నుంచి 12 నెలల వరకు
4) 18 నెలల నుంచి 24 నెలల వరకు

**17.** 'యోహిత్' అనే విద్యార్థికి ఎన్ని పద్ధతులలో చెప్పినా దగ్గర, దూరం వంటి స్థాన సంబంధమైన అంశాలు నేర్చుకోలేకపోతున్నాడు. ఈ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయుడికి దేనికి సంబంధించిన మనోవైజ్ఞానిక జ్ఞానం అవసరం?
1) సాంఘిక పరిపక్వత 2) వికాస దశలు
3) సర్దుబాటు విధానాలు 4) అభ్యసనా పద్ధతులు

**18.** మౌళిక పరంగా ఉద్వేగాలు ఏ దశలో మార్పు చెందుతాయి?
1) పూర్వ బాల్యదశ 2) శైశవం
3) ఉత్తర బాల్యం 4) యవ్వనం

**19.** రాజేష్, కార్తీక్ అనే సమ వయస్కులు తమ దగ్గర ఉన్న కారు బొమ్మను విరిచి లోపల ఏముందోనని అన్వేషించారు. వీరు ఏ దశకు చెందుతారు?
1) తొలి బాల్యం 2) శైశవం
3) యవ్వనం 4) ఉత్తర బాల్యదశ

**20.** ఏ దశలో అనుకరణ ద్వారా, నిబంధన ద్వారా శిశువులో భాషాభివృద్ధి జరుగుతుంది?
1) ముద్దు పలుకుల దశ 2) శబ్దానుకరణ దశ
3) శబ్దం గ్రాహ్యక దశ 4) పైవన్నీ

**21.** పిల్లల్లో ఉద్వేగ కేథార్సిస్ ఏ దశలో కలుగుతుంది?
1) పూర్వ బాల్యం 2) యవ్వనం
3) ఉత్తర బాల్యం 4) కౌమారం

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-3 | 5-3 | 9-1 | 13-4 | 17-2 | 21-3. |
| 2-2 | 6-2 | 10-2 | 14-3 | 18-2 | |
| 3-1 | 7-2 | 11-1 | 15-3 | 19-1 | |
| 4-2 | 8-4 | 12-2 | 16-3 | 20-2 | |